

పలువురికి ఎంఎల్ఎ వేగుళ్ల పరామర్శ



ప్రజాశక్తి - మండపేట

మండపేట పట్టణం, మండలంలోని ఇటీవల మరణించిన వారి కుటుంబాలను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. స్థానిక సంగంపుంత కాలనీలోని కోనే మహేష్, 9వ వార్డులో యలంపాలెపు రాజు, తాపేశ్వరం గ్రామంలో వల్లూరి పుల్లాజీ కుటుంబాలను ఆయన పరామర్శించారు. సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, కౌన్సిలర్ చంద్రు సుబ్బారావుచౌదరి, గంటి రాము, గుత్తుల సత్తిబాబు, దాసరి నూకరాజు, గుడాల శ్రీను, తదితరులు ఉన్నారు.

కాలుష్య రహిత భారత్‌ను నిర్మిద్దాం...

మంత్రి వేణు, కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి - రామచంద్రపురం

కాలుష్య రహిత భారతం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. కె.గంగవరం మండలం కుందూరు, రామచంద్రాపురం మండలంలోని బాపనయ్య చెరువు గ్రామాల్లో 'స్వచ్ఛత మన బాధ్యత' కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం పొంచి ఉందన్నారు. దేశంలో జనాభా కంటే ప్లాస్టిక్ అధికంగా ఉందని తెలిపారు. ప్లాస్టిక్‌ను వాడిన తరువాత ఇష్టాను సారంగా కాలువ గట్లు, పంట కాలువలు, డ్రెయినేజీల్లో పడేస్తున్నారన్నారు. ఫలితంగా పంట కాలువల నీరు కాలుష్యమవుతుందన్నారు. ఈ నీటిని వినియోగించి సాగుచేస్తున్న పంటల ఉత్పత్తుల్లోనూ ప్లాస్టిక్ తాలూకు రసాయనాలు ఉంటున్నాయన్నారు. వీటిని ఆహారంగా తీసుకోవడం వల్ల నానా రకాల వ్యాధుల బారిన పడుతున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎనిమిది వందల కోట్ల టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయన్నారు.



సభలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

గ్రామస్థాయి నుంచి ఎక్కడికి అక్కడ ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని ఆయన సూచించారు. మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛత మన బాధ్యత అనే కార్యక్రమం రామచంద్రపురంలో రూపొందించామన్నారు. ఈ కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. గ్రామాల పరిశుభ్రంగా ఉండటం వల్ల పలు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. గ్రామాల్లో మొట్టమొదటి వైద్యుడు పారిశుధ్య కార్మికుడేనన్నారు. పారిశుధ్య కార్మికులను గౌరవించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, జడ్‌పిటిసి సభ్యులు ఓబులనేని వరలక్ష్మి, వైసిపి నాయకులు పి.శ్రీనివాస్, సర్పంచ్ పంపన సత్యానందం, బత్తుల అప్పారావు, పంపన సుబ్బారావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంపిటిసి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



జన విజ్ఞాన వేదిక చెకుముకి సంబరాల గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి ఐవి తదితరులు

సైన్స్‌పై ఆసక్తి పెంపునకు 'చెకుముకి' దోహదం

పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమలాపురం

విద్యార్థుల్లో సైన్సు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు చెకుముకి సంబరాలు దోహదం చేస్తాయని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం అమలాపురం ఎంప్లాయీస్ హోమ్‌లో జెవివి ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సంబరాలు గోడపత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జెవివి నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పర్యావరణం, సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. సైన్సును నిత్య జీవితానికి అన్వయించుకోవడం నేర్చుకోవాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి.సత్యనారాయణ మాట్లాడుతూ చెకుముకి సైన్సు సంబరాలు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ 10న పాఠశాల స్థాయి, 30న మండల/పట్టణ స్థాయి, 2024 జనవరి 27, 28 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ గౌరవాధ్యక్షులు దంగుడుబియ్యం శ్రీరామ్మూర్తి, పట్నాల భాస్కరరావు, వివిఆర్‌కె.అర్జునరావు, పట్టణ కార్యదర్శి బిఎస్ఆర్.అప్పారావు, జిల్లా సైన్సు అండ్ టెక్నాలజీ కన్వీనర్ రాంప్రసాద్, విత్తనాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పిటిడి డ్రైవర్ అలవెన్స్ కొనసాగించాలి

ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి దారుణం

విలేకర్ల సమావేశంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమలాపురం

ఆర్‌టిసిని పిటిడిగా మార్చిన తర్వాత డ్రైవర్లకు అప్పటిదాకా పొందుతున్న అలవెన్సులు కొనసాగించాలని, రద్దు చేసిన అలవెన్సులను పునరుద్ధరించాలని పిడిఎఫ్ తరపున కౌన్సిల్లో ప్రస్తావించామని ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం అమలాపురం యుటిఎఫ్ హోమ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌టిసిగా ఉన్నప్పుడు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు టిక్కెట్‌కు అర్ధరూపాయి, ఆపై సర్వీసులకు రెండు రూపాయల వరకు ట్రిమ్స్ అలవెన్స్ ఇచ్చేవారన్నారు. ఈ రకంగా నెలకు రూ.1000వరకూ కార్మికులు పొందేవారన్నారు. నైట్ అవుట్ డ్యూటీకి రూ.100 ఇచ్చేవారన్నారు. జగన్ ప్రభుత్వం వీటిని రద్దు చేసిందన్నారు. డ్రైవర్ కమ్ కండక్టర్ డ్యూటీ చేసే డ్రైవర్లకు ఈ అలవెన్సులను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైవర్లకు ఎనిమిది గంటలు డ్యూటీ నిర్ణయించారని, కాని దూరపు సర్వీసులు 36 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుందన్నారు. ఈ డ్యూటీ భారం తగ్గించాలన్నారు. కావలి మద్దూరుపాడు ఆర్‌టిసి డ్రైవర్‌పై జరిగిన దాడిని రవాణా శాఖ మంత్రి ఖండించాలని, దోషులని శిక్షిస్తామని ఉద్యోగులకు భరోసా ఇవ్వాలన్నారు. ఈ మేరకు పిటిడి మంత్రి, కమిషనర్‌కు లేఖలు రాశామని తెలిపారు. ఆయన వెంట ఆర్‌టిసి జెఎసి నాయకులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ఎంఎల్ఎ, ఎంఎల్‌సిల వాగ్వాదం

ప్రజాశక్తి - మండపేట

మండలంలో పలు అభివృద్ధి పనుల విషయమైన మండల పరిషత్ సమావేశంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గరాణి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు హాజరయ్యారు. అజెండాలో పొందుపరిచిన మూడు అంశాలపై చర్చ జరిపారు. గతంలో జ్ఞానం లేకుండా పనులు చేశారని కౌన్సిలర్ రవికుమార్ అన్నారు. సభ్యులు సభ్యత, సంస్కారం పాటించాలని ఎంఎల్ఎ సూచించారు. గత ఎన్నికల హామీలో ఎంఎల్ఎ వేగుళ్ల క్రిస్టియన్ కమ్యూనిటీకి, శ్మశానానికి ఇచ్చిన భూమి, అలాగే రూ.కోటితో నిర్మించిన ముస్లిం షాదీఖానాపై అధికార ప్రతిపక్ష సభ్యులు వాదోపవాదాలతో కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది. ఎంఎల్ఎ, ఎంఎల్‌సిల మధ్య పలు అభివృద్ధి పనులపై వాదోపవాదనలు జరిగాయి. ఈ సమావేశంలో కో-ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, కమిషనర్ త్రిపర్ణ రామ్‌కుమార్, అధికార ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ వేగుళ్ల, ఎంఎల్‌సి తోట త్రిమూర్తుల వాగ్వాదం

కంటి ఆసుపత్రికి స్థలం దానం

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురంలో ఎల్‌వి ప్రసాద్ కంటిఆసుపత్రికి రూ.20 లక్షలు విలువగల ఐదు సెంట్లు స్థలాన్ని దానంగా ఇచ్చారు. గ్రామానికి చెందిన మేక బుల్లిఅబ్బు, సూరమ్మ దంపతుల కుమారుడు మేక సూర్యచంద్ర పట్టాభిరామారావు, రాజ్యలక్ష్మి దంపతులు ఈ స్థలాన్ని అందించారు. ఈ స్థలంలో ఆసుపత్రి పార్కింగ్ కోసం షెడ్ నిర్మాణం చేశారు. ఈ పార్కింగ్ షెడ్‌ను సోమవారం దాత కుటుంబ సభ్యులు మేక సుబ్బారావు, మాజీ సర్పంచ్ మేక సత్యవరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలకు ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేక ప్రసాద్, వైట్ల చిన్నబ్బు, మేకా సుబ్బారావు, కంటి ఆసుపత్రి నిర్వహకులు జి.వీరభద్రచౌదరి, కృష్ణమోహన చౌదరి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



పార్కింగ్ స్థలాన్ని ప్రారంభిస్తున్న దాత కుటుంబ సభ్యులు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండలంలో పలు అభివృద్ధి పనులను ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. సర్పంచ్‌లు మందపాటి విజయ లక్ష్మి, నల్లా సుదర్శనరావు, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద ఆధ్వర్యంలో ఎంపిపి మోర్త రాణిమిరియంజ్యోతి, జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్‌రాజు సమక్షంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ ఎం.స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత పాత ఇంజరంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద ప్రస్తుత ఎంఎల్ఎ సతీష్‌కుమార్‌కు శాలువా కప్పి, పూలమాలలు వేసి స్వాగతం పలికారు. జి.వేమవరంలో సచివాలయ భవనాన్ని, సిద్ధార్థనగర్, చిన కొడప వెళ్లే మెయిన్ రోడ్డు వద్ద, జి.మూలపొలం పరిధిలో ఉన్న యర్రగురువు, పాతఇంజరం గ్రామాల్లో ఏర్పాటు చేసి వాటర్ ట్యాంకులను ఆయన ప్రారంభించారు. జి.వేమవరం-సిద్ధార్థనగర్ గ్రామ పెద్ద మోకా కృష్ణమూర్తి మాట్లాడుతూ రంగ విగ్రహం సెంటర్ వద్ద డ్రెయినేజీలో నీరు రోడ్డుపైకి చేరుతుందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోరుకొండ సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు, జిల్లా జనరల్ సెక్రటరీ రేవు అప్పారావు, మోకా రవికుమార్, మోర్త చిన్న, సొసైటీ చైర్మన్ మెండా వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు కాశి పరివాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' అర్జీలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - అమలాపురం

జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదయ్యే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన-జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షుశుక్లా, జెసి నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు పాల్గొన్నారు. 276 అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ పరిధిలోని పలు అర్జీలకు సత్వర పరిష్కారం చూపారు. మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేశారు. స్పందన అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. స్పందన కార్యక్రమానికి ప్రత్యామ్నాయంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి నేరుగా ఫిర్యాదులు వెళ్తున్నాయనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. గడువులోగా నాణ్యతతో కూడిన పరిష్కారాలు చూపాలని అధికారులను ఆదేశించారు. జగన్నకు చెబుదాం పోర్టల్‌ను ప్రతి రోజూ, ప్రతి శాఖ అధికారులు విధిగా పరిశీలిం చాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరి ష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావుదొర, డిసిహెచ్ఎస్ పద్మశ్రీరాణి, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకరప్రసాద్, ఆర్‌డబ్ల్యు ఎస్ ఎస్ఇ ఎన్‌వి.కష్ణారెడ్డి, సిపిఒ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి జివి.సత్యవాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి పాపారావు తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

బాలికల, మహిళల రక్షణకు, వారి సాధికారిత కోసం లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్‌లో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి.సత్యవాణి ఇతర అధికారులతో కలిసి భేటీ బచావో బేటి పడావో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో క్షీణిస్తున్న బాలల లింగ నిష్పత్తిని అరికట్టడానికి, బాలికల, మహిళల సాధికారత సాధించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ మేరకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి.సత్యవాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కమల కుమారి, జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు

ఎంపిఎస్ స్కూల్ తెరవాలంటూ రాస్తారోకో

ప్రజాశక్తి - మండపేట

మండపేట పట్టణంలోని ఆరు రోజులుగా మూతపడిన ఎంపిఎస్ స్కూల్‌ను తెరవాలంటూ విద్యార్థులు తల్లిదండ్రులు స్థానిక కలవపువ్వు సెంటర్ వద్ద సోమవారం రాస్తారోకో చేపట్టారు. ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన నేత లీలాకృష్ణ, సిఐటియు నాయకులు కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు శ్రీవరప్రకాష్ వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు, నాయకులు మాట్లాడుతూ ఆరు రోజులుగా స్కూలు తెరవక పోవడంతో 1,400 మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. యాజమాన్యాల విబేధాలను బయట పరిష్కరించుకోవాలని, స్కూల్ తెరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువులో వెనకబడితే వారి భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. తొలుత ఎంపిఎస్ స్కూల్ నుంచి కలువపువ్వు సెంటర్ వరకూ విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాలీ చేపట్టారు. స్కూల్ తెరిచేంత వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు.




రస్తారోకో చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు

సజ్జలను కలిసిన సంపదరావు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ ఉన్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న తనకు రానున్న సాధారణ ఎన్నికల్లో అమలాపురం ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించేందుకు పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేయాలని కోరారు. సజ్జలకు తన బయోడేటాను అందించారు. 2019 సాధారణ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన తాను పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నానని తెలిపారు. అభ్యర్థిత్వాన్ని పరిశీలనలోకి తీసుకుని అధిష్టానానికి సిఫార్సు చేస్తానని ఈ సందర్భంగా సజ్జల తెలిపినట్టు సంపదరావు పేర్కొన్నారు.



పిఎంపి మండల కన్వీనర్‌గా ఏడిద

ప్రజాశక్తి - ఆలమూరు

కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(పిఎంపి) మండల కన్వీనర్‌గా ఏడిద లక్ష్మణాచార్యలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం చొప్పెల్ల వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కన్వీనర్ గంగుమళ్ల రాంబాబు, జిల్లా కో కన్వీనర్ బళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన కమిటీ కన్వీనర్‌గా ఏడిద లక్ష్మణా చార్యులు, కో కన్వీనర్స్‌గా సంపర రాఘవేంద్రరావు, తోట వెంకటేశ్వరరావులను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు మాట్లాడుతూ ప్రతి పిఎంపీ వారి ప్రాంతాల్లో ప్రజలకు మేలైన వైద్య సేవలందించాలన్నారు. ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండపేట మండల అధ్యక్షులు కోన సత్యనారాయణ, వి.ఈశ్వరరావు, కె.వీర మల్లేశ్వరరావు, సిహెచ్.వెంకటరమణ, జి.శివన్నారాయణల తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటీతో నాయకులు

పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం


ప్రజాశక్తి - అమలాపురం

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమలాపురంలో ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు, సహృదయ పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని ఎస్‌పి ఎస్.శ్రీధర్ సోమవారం ప్రారంభించారు. అమలాపురం గంగరాజు కళ్యాణ మండపంలో జరిగిన ఈ శిబిరంలో పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి ఖాదర్ బాషా, డిఎస్‌పి అంబికా ప్రసాద్, సిఐలు వీరబాబు, క్రాంతి కుమార్, ఎస్ఐ పరదేశీ, ఉప్పలగుప్తం ఎస్ఐ వెంకటేశ్వరరావు పాల్గొని రక్తదానం చేశారు.


సర్పంచ్ లేకుండానే 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం గున్నేపల్లి అగ్రహారంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి తనకు సరైన సమాచారం లేదని సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ సచివాలయం గ్రేడ్-5 సెక్రటరీ అభిలాష్ ఎటువంటి ముందస్తు సమాచారం తెలియజేయకుండా పెత్తనం చెలాయించారని ఆయన అన్నారు. సర్పంచ్ అధ్యక్షతన జరగాల్సిన ఈ కార్యక్రమానికి సమాచారం ఇవ్వకుడా తనను అవమానించారన్నారు. ప్రొటోకాల్ పాటించని సెక్రటరీ అభిలాష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కార్టూ'నిజం'



నెల్లూరులో కెజిఎఫ్.. చిత్తూరులో పుష్ప వైజాగ్‌లో గ్యాంగ్‌స్టర్ నిజం సినిమాలు చూపిస్తున్నారోయ్..!!

కొనసాగుతున్న వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం, ఆలమూరు

మండలంలో జగన్ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. సోమవారం మండలంలోని మెర్లపాలెం వైద్య శిబిరం ఎంపిడీ నాతి బుజ్జి, డాక్టర్ షేక్ హసీనా పర్యవేక్షణలో సర్పంచ్ ఎం.శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. వైద్యులు షేక్ మగ్బుల్, కె.రమాసౌజన్య, కె.స్వాతి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు బి.సాయిబాబా, ఆప్కో చైర్మన్ కప్పల శ్రీధర్ పాల్గొన్నారు. ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం సచివాలయ పరిధిలో సర్పంచ్ లంక వరప్రసాద్ అధ్యక్షతన జగనన్న సురక్ష ఆరోగ్య వైద్యశిబిరం జరిగింది. తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎంపిడిఒ కె.జాన్‌లింకన్, కార్యదర్శి పాలింగి రాజు పాల్గొన్నారు. వైద్యులు అరుణకుమారి, షమీ ఉన్నీసా, ఆర్.మల్లికార్జున్, డి.సువర్చలాదేవి, పి.భవానీశంకర్ పాల్గొని 387 మందికి వైద్య సేవలు అందించారు. నేత్ర వైద్య నిపుణులు పి.శ్రీలక్ష్మి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్ ఆకట్టుకుంది. చొప్పెళ్ల పిహెచ్‌సి వైద్యాధికారి సువర్చలా దేవిని వైద్యారోగ్య సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.సూర్యానారాయణ, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



చొప్పెళ్ల పిహెచ్‌సి వైద్యాధికారిని సత్కరిస్తున్న సిబ్బంది

పలుచోట్ల అన్నసమారాధనలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలో చెముడులంకలో దసరా ఉత్సవాల ముగింపులో భాగంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం చేశారు. స్థానికులతో పాటూ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు ఈ అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ సుమారు 50 ఏళ్ల నుంచి ఏటా గణపతి, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుతూ అన్నదానాలు చేస్తున్నామన్నారు.

కపిలేశ్వరపురం : మండల కేంద్రమైన కపిలేశ్వరపురం చిన్న వంతెన సమీపంలో కాలవ రేవు వద్ద ఉన్న విజయ దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం అన్న సమారాధన జరిగింది. దేవీ నవరాత్రుల ముగింపు సందర్భంగా శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో పాటూ చుట్టుపక్కల గ్రామాల వారు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శెట్టిబలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు.

కొత్తపేట : స్థానిక మారుతి సెంటర్ వద్ద సోమవారం ఘనంగా అన్నసమారాధన నిర్వహించారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తపేట పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.



కొత్తపేటలో అన్నసమారాధన

నేరాలు ఘోరాలు

బంగారం, నగదు చోరీ

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు మండలం కూనవరంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు బద్దలు కొట్టి బీరువాలో ఉన్న నగదు బంగారం చోరీ చేశారని ఉల్లూరి సుజాత సోమవారం పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ నెల 27న ఆమె భర్త బాలకృష్ణ, ముగ్గురు పిల్లలతో కలసి తాటిపాకలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. 29న తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు బద్దలుగొట్టి ఉన్నాయని, ఇంట్లో ఉన్న బీరువా తెరిచి రూ.2.40లక్షల విలువ చేసే నగదు, బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ పృథ్వీ కేసు నమోదు చేశారు.

హత్య కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఈనెల 21న మండలంలోని చంద్రంపాలెంలో బియ్యం వ్యాపారి జల్లిగంపల తాతబ్బాయి (85) హత్య కేసులో అదే గ్రామానికి చెందిన నిందితుడు తలాటం రాంబాబును సోమవారం సాయంత్రం అరెస్ట్ చేశారు. ఈ మేరకు సిఐ కె.దుర్గాప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో బియ్యం డబ్బులు బాకీ వసూలు కోసం నిందితుడి ఇంటికి బియ్యం వ్యాపారి జల్లికంపల్లి తాతబ్బాయి వెళ్లాడు. ముద్దాయి తలాటం రాంబాబు వ్యాపారి తాతబ్బాయిని ఇంటిలోకి రమ్మన్నాడు. అప్పటికే హత్య చేయాలని నిర్ణయించుకున్న రాంబాబు రుమాలుతో గొంతు నిలుమి చంపేశాడు. అతని వద్ద ఉన్న నాలుగు బంగారు ఉంగరాలను తీసుకుని, తాతబ్బాయి మృతదేహాన్ని చంద్రంపాలెం బెజవాడ సత్యనారాయణకు చెందిన వరి పొలంలో పడవేసి శవంపై వరద మట్టి కప్పి వెళ్ళినట్లు పోలీసులు చెప్పారు. అతడు తాతబ్బాయి మనవడు జల్లికంపల వీరబాబు ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముద్దాయిని మంగళవారం కాకినాడ కోర్టుకు తరలించనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఫోటో స్టూడియోలో చోరీ

ప్రజాశక్తి - బిక్కవోలు

బిక్కవోలు గ్రామంలో స్టూడియోలో చోరీ జరిగినట్లు బిక్కవోలు పోలీసులు తెలిపారు. పెద్ద బ్రహ్మదేవ్ గ్రామానికి చెందిన అడపా ఎంకన్న బిక్కవోలు గ్రామంలో సాయిబాబా గుడి ఎదురుగా గత కొన్నేళ్లుగా స్టూడియో నిర్వహిస్తున్నాడు. అయితే ఆదివారం రాత్రి 9 గంటలకు స్టూడియోకు తాళం వేసుకుని ఇంటికి వెళ్ళిపోయాడు. సోమవారం ఉదయం 10 గంటలకు స్టూడియో వద్దకు రాగా అప్పటికే తలుపులు తెరిచి చూడగా పై కప్పులు బద్దలు కొట్టి ఉండడంతో బిక్కవోలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్‌తో పరిశీలించారు. సుమారు రూ.30 వేల విలువ చేసే కెమెరా, కొద్ది మొత్తంలో నగదును చోరీ చేసినట్లు స్టూడియో యజమాని ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బిక్కవోలు ఎస్ఐ బుజ్జిబాబు తెలిపారు.

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని పెద్దాపురం గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న 5 గురు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె. సతీష్ కుమార్ సోమవారం తెలిపారు. మండలంలోని పెద్దాపురం గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో దాడి చేసి 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.8200, 2 కోళ్ళు, 2 కోడి కత్తులను స్వాదీన పరచుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

గానుగ చెట్టుకు కేబుల్ వైర్‌తో ఉరివేసుకుని ఒక వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నేపాల్ నుంచి గోపాలపురం వచ్చి గిరి రాము 40 గురకాగా గ్రామంలో కాపల కాసేవాడు. సుమారు 20 సంవత్సరాలకు పైగా స్థానికంగానే ఉంటున్నట్లు తెలిపారు. పెద్దగూడెంలో కమ్యూనిటీ హాల్ వద్ద నివాసముంటున్న గిరి రాము స్థానికులు భోజనం పెడితే తినేవాడని తెలిపారు. స్థానికులతో కలిసి గత కొంతకాలం నుంచి గురుకాతోపాటు, ఇతర కూలి పనులకు వెళ్లేవాడని తెలిపారు. స్థానికంగానే ఆధార్ కార్డు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున ఎంపిపి స్కూల్ ఆనుకుని ఉన్న గానుగ చెట్టుకు కేబుల్ వైరు తో ఉరి వేసుకుని అనుమానస్పద రీతిలో మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మతుడి బంధువులు అందుబాటులో లేకపోవడంతో విఆర్ఒ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

యానాం వార్తలు

నా మట్టి నా దేశం వేడుకల్లో వినయ్

ప్రజాశక్తి - యానాం

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఢిల్లీలో అమరవీరుల స్తూపం నిర్మించనున్నారు. ఈ మేరకు యానాంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టిని బిందెతో తీసుకుని నెహ్రూ యువకేంద్రం కార్యకర్త లంక వినయ్ బయలుదేరి సోమవారం ఢిల్లీలో జరిగిన నా మట్టి నా దేశం వేడుకల్లో పాల్గొన్నారు. యానాం నుంచి మట్టిని ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం సమీపంలో అమృత్ వాటికను నిర్మించనున్నట్లు తెలిపారు.

పుదుచ్చేరి విమోచన ఉత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - యానాం

నవంబర్ 1న పుదుచ్చేరి విమోచనా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం యానాంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియంలో పుదుచ్చేరి ప్రజాపనుల శాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణన్ జాతీయజెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం పోలీసు కవాతు నిర్వహించనున్నారు. వివిధ దళాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించనుండటంతో జిఎంసి క్రీడాప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. లిబరేషన్ డే వేడుకల్లో మార్చ్ ఫాస్ట్ ప్రదర్శించేందుకు సోమవారం ముందస్తుగా రిహార్సల్స్ నిర్వహించారు. యానాం ఎస్‌పి పి.రఘునాయగం, సిఐ షణ్ముఖం సమక్షంలో విశ్రాంత ఎస్ఐ కోన నరసింహమూర్తి కవాతు రిహార్సల్స్ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఫ్రెంచ్ కెనాల్ ఇరిగేషన్ యూనిట్ పరిశీలన

ప్రజాశక్తి - యానాం

పంట పొలాలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని యానాం దరియాలతిప్ప రైతులు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం ఆర్ఎఒ మునిస్వామి, సంబంధిత అధికారులతో కలిసి అరటికాయలంక పంప్ హౌస్, ఫ్రెంచ్ కెనాల్ ఇరిగేషన్ ఛానల్‌ను ఎంఎల్ఎ అశోక్ పరిశీలించారు. రైతులకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి అధికారులు వీరాస్వామి, కళ్ల నాగరాజు, జ్యోతి రాజు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ఎన్‌టిఆర్ క్యాంటీన్ వద్ద అన్నదానం

ప్రజాశక్తి-గండేపల్లి

జగ్గంపేట ఎన్‌టిఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సోమవారం మురారికి చెందిన టిడిపి నాయకులు సుంకవిల్లి రాజారావు ఆర్థిక సాయంతో పేదలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుంకవిల్లి రాజు మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చాలని దఢ సంకల్పంతో టిడిపి అధినేత చంద్రబాబు గత ప్రభుత్వంలో రూ.ఐదుకే భోజనం అందించారన్నారు. అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల నోటి దగ్గర అన్నం లాగిన ఘనత జగన్ రెడ్డికి చెందుతుందన్నారు. మళ్లీ జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, గోరిజాల వెంకన్న దొర, బొండా శ్రీనుబాబు, ఇప్పర్ల బాబి, ఎండి కాజా, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రోజు భర్త పెట్టే బాధలు భరించలేక ఒక వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ర్యాలీ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం..ర్యాలీ గ్రామానికి చెందిన సుంకర నాగ వెంకట లక్ష్మీ. ఆలమూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. తెలుగు మ్యాట్రిమోనీ ద్వారా ఏలూరుకు చెందిన మంతెన రమేష్‌తో 2019లో వివాహం అయింది. వీరికి ఒక బాబు ఉన్నాడు. రమేష్ ఫార్మా కంపెనీలో ఏరియా మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. వీరి కాపురం కొన్నాళ్లపాటు సజావుగానే సాగింది. ఇటీవల కాలంలో భర్త రమేష్ తాగుడుకు బానిసై రోజు భార్య నాగ వెంకటలక్ష్మిని మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. ఈ విషయంపై పలుదఫాలు పెద్దల సమక్షంలో చర్చించారు. అయినా రమేష్‌లో ఎటువంటి మార్పు రాలేదు. రోజు రోజుకి భర్త పెట్టే వేధింపులు భరించలేక సహనం కోల్పోయిన ఆమె ఆదివారం అర్ధరాత్రి సీలింగ్ ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడింది. సంఘటన స్థలాన్ని సోమవారం సిఐ రజిని కుమార్, ఎస్ఐ బి.వై కిరణ్ కుమార్ పరిశీలించారు. దీనిపై నాగ వెంకటలక్ష్మి తమ్ముడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

బాణసంచా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు మండల పరిధిలోని పలు దీపావళి మందు గుండు సామగ్రి తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మందు గుండు సామగ్రి తయారీ కేంద్రాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకున్న జాగ్రత్తలు, కార్మికులకు సంబంధించి రక్షణ తదితర అంశాలను పరిశీలించారు. మందు గుండు సామగ్రి తయారీ కేంద్రాల యజమానులకు, మందు గుండు సామగ్రి తయారు చేసే కార్మికులకు పలు సూచనలు చేశారు.

బెదిరించి దోపిడీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మోటారు సైకిల్‌పై వెళ్తున్న అన్నా, చెల్లెళ్లను వెంబడించి బంగారు నగలు, నగదు ఉన్న బ్యాగుని లాక్కొని, వారిని భయభ్రాంతులకు గురి చేసిన ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు సోమవారం ఎస్ఐ ఎ.పరదేశి తెలిపారు. ఈనెల 23 మధ్యాహ్నం ఐ.పోలవరం మండలం బాణాపురం గ్రామానికి చెందిన తోట మాణిక్యాలరావు అతని చెల్లెలు మోటార్ సైకిల్‌పై అమలాపురం పట్టణానికి బంగారం నగలు కొనుగోలు నిమిత్తం వచ్చారు. అక్కడ ఒక నగల దుకాణంలో బంగారు గొలుసు కొనుగోలు చేశారు. పాత బంగారం గొలుసును మరమ్మతు చేయించుకున్న అనంతరం రూ.1.5 లక్షల నగదును బ్యాగ్‌లో పెట్టుకుని బయలుదేరారు. మధ్యాహ్నం సుమారు 3.20 గంటలకు అమలాపురం రూరల్ పరిధిలో ఇద్దరు యువకులు మోటార్ సైకిల్‌పై వారిని వెంబడించి 40 గ్రాముల 2 బంగారం గొలుసులు, రూ. 1.5 లక్షల నగదు ఉన్న బ్యాగుని లాక్కొని పరారవ్వగా వారిని వెంబడించిన అన్నా, చెల్లెళ్లను వారు బెదిరించారు. మాణిక్యాలరావు ఫిర్యాదు మేరకు అమలాపురం తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో కాకినాడ జిల్లాకు చెందిన పాలూరి రాజేష్(19), కల్యాణపు ఫణీంద్ర సాయి(21)లను గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ నేరానికి ముందు ఐ.పోలవరం మండలం మురమళ్ళ సమీపంలో చోరీ చేసిన మోటార్ సైకిల్‌పై వచ్చి ఈ బ్యాగ్ చోరీ చేశారనీ, ఈ మేరకు ఐ.పోలవరం పోలీస్ స్టేషన్‌లో మోటార్ సైకిల్ చోరీ కేసు నమోదు అయ్యిందన్నారు. కోర్టులో వారిద్దరినీ ప్రవేశపెట్టగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు. కేసును ఛేదించిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్, అడిషనల్ ఎస్‌పి ఎస్.ఖాదర్ భాషా అభినందించారు.

అవినీతి రహిత సమాజం కావాలి

గండేపల్లి : అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవర్ గ్రిడ్ సూరంపాలెం డిజిఎం శ్రీ సత్య వర్ధన్ అన్నారు. సోమవారం అవినీతి అవగాహన వారోత్సవాల ప్రారంభోత్సవంలో సూరంపాలెం హైస్కూల్లో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కళాశాల, హైస్కూల్ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తొలుత అందరితో అవినీతి నిర్మూలనపై సమీకృత ప్రతిజ్ఞ చేయించారు. 'అవినీతి వద్దు.. దేశానికి కట్టుబడి ఉండండి' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

శిల్ప కళాకృతుల ఆవిష్కరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి దేవస్థానంలో డాక్టర్ రాపాక ఏకాంబరాచార్యులు, రక్షిత దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దారు శిల్పకళాకృతులను ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన్ని సత్కరించి, స్వామివారి చిత్ర పటం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టూరి రామకృష్ణ, సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి కొమ్ము రాము, జక్కంపూడి వాసు, జి.కృష్ణమూర్తి, ప్రజాప్రతినిధులు, కార్యనిర్వాహణాధికారి జి.మాధవి, నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

1న ద్రాక్షారామం బంద్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలో గల పివిఆర్ హైస్కూల్ యాజమాన్యం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా నవంబర్ 1న ద్రాక్షారామ బంద్ ప్రకటించారు. హై స్కూల్ సాధన సమితి సభ్యులు ఆదివారం శాంతియుతంగా నిరసన చేస్తుండగా అక్రమంగా అరెస్టులకు పాల్పడ్డారని నాయకులు తెలిపారు. ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ ద్రాక్షారామం, అన్నాయిపేట, తోటపేట, జగనాయకులపలెం, వెంకటాయపాలెం, వెలంపాలం గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా బుధవారం వ్యాపార, వాణిజ్య సంస్థలు బంద్ చేసేందుకు నిర్ణయించామని తెలిపారు.

సచివాలయాల ద్వారా మెరుగైన పాలన

ప్రజాశక్తి - పెద్దాపురం

సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలందరికీ చేరువతోందని సంక్షేమం అమలు జరుగుతోందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. గుడివాడ గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయం, విలేజ్ క్లినిక్ భవనాలను సోమవారం ఆయన జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిర్యాల రాజాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థ తప్పిందన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు భరోసా కల్పించాయన్నారు. వైద్య ఆరోగ్య వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.అశోక్‌కుమార్, డాక్టర్ రావాడ కార్యదర్శి భారతి, పులిమేరు పిఎసిఎస్ చైర్మన్ గోపు నారాయణమూర్తి, కంటే వీరరాఘవరావు, గోపు మురళి, ఇనుకొండ వీర విష్ణు చక్రం, ఒబిలిశెట్టి అబ్బాయి, కొత్త చక్రరావు, నల్లల గోవిందు, కామన రామకష్ణ, సుందర్ రెడ్డి రాజు, నరాలశెట్టి త్రినాథ్, లక్కాకుల కృష్ణ, బోనాసు గుర్రాజు, మద్దూరు వెంకటేశ్వరరావు, వి.రాజకుమార్ పాల్గొన్నారు

గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఈ నెల 28న ఈదరపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి కాకినాడ జిజిహెచ్‌లో మృతి చెందాడు. అమలాపురం మండలం నడిపూడి గ్రామానికి చెందిన జి.సత్యనారాయణ(59) రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

30 మంది సబార్డినేట్లకు ప్రమోషన్

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో పని చేస్తున్న 30 మంది ఆఫీసు సబార్డినేట్లకు రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ సోమవారం జెడ్‌పి సిఇఒ ఉత్తర్వులు జారీ చేశారు. జెడ్‌పి చైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, సిఇఒ ఎ.రమణారెడ్డి వారికి ఉత్తర్వులు అందజేశారు. ఎపిపిఆర్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యకుడు ఆర్‌విపి.రమేష్, జెడ్‌పి చైర్మన్, సిఇఒకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి-కాకినాడ

పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి సతీష్ కుమార్ బహుమతులు అందజేశారు. భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. మరొక కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పిల్లలకు ఎస్‌పి సతీష్ కుమార్ ప్రోత్సాహక నగదును అందజేశారు.

పాస్‌పోర్టు పోయినది

యానాం త్యాగరాయ వీధికి చెందిన కొల్లూరి సంతోష్ సూర్యకిరణ్, తండ్రి: కొల్లూరి గణపతి గార్కి చెందిన పాస్‌పోర్టు ది.20-09-2023వ తేదీన జిరాక్సు నిమిత్తం బైక్‌పై వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. **పాస్‌పోర్టు నెం. K7642107** ఎవరికైనా దొరికిన ఎడల ఈ అడ్రసునందు తెలియపరచవలెను.

కొల్లూరి సంతోష్ సూర్య కిరణ్
తండ్రి: కొల్లూరి గణపతి, డో.నెం. 3-4-074, త్యాగరాయ వీధి, యానాం-533464, పుదుచ్చేరి. సెల్: 94914 46949

Before The Honourable Deputy Registrar Of Chits / Arbitrator at Nellore
(Application for reference of a Dispute to Arbitration)
Dispute No. 185 of 2022

M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt., Ltd., Nellore, Rep.by its Manager/Foreman ... Disputant
Versus
Kotamasetti Vijaya Dharma Adithya Kumar and Others ... Opponents

Notice

To,
Opp-5. **Koppisetti Meenakshi Sundaram,** W/o **K.Krishnamurthy,** Occ: Business R/o D.No. 2-53, Savarappalem, Vankatachitalapudi, Amala Puram, East Godavari Dist-533201

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్,నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీకు నోటీసునిమిత్తం **తే07-11-2023దికి** వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైనతెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ఫ్రీ రిపబ్లిక్ డే పేరేడ్‌కు నన్నయ విద్యార్థులు

రాజానగరం : వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌నకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని విసి కె.పద్మరాజు తెలిపారు. ప్రీ రిపబ్లిక్ డే పెరిడ్ క్యాంప్‌నకు ఎంపికైన విద్యార్థులను సోమవారం ఆయన అభినందించారు. కెఎల్ యూనివర్సిటీ విజయవాడలో వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌నకు పంపిస్తున్నామని తెలిపారు. వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌నకు కాకినాడ ఆదిత్య డిగ్రీ కాలేజి విద్యార్థిని డి.నిస్సి ప్రియాంక, ఐడిఎల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాకినాడకు చెందిన టి.అపరంజిత, ఆదిత్య డిగ్రీ కాలేజ్ తునికి చెందిన కె.తరుణి, ఎస్‌కెఎస్‌డి మహిళ కళాశాల తణుకుకు చెందిన ఇ. గీతికా దేవి, ఆదిత్య డిగ్రీ కాలేజ్ రాజమహేంద్రవరంకు చెందిన ఆర్. నాగేశ్వరి ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జి.సుధాకర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిత్య అన్నదాన నిధికి విరాళం

అయినవిల్లి : అయినవిల్లి మండలంలోని అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం నిత్యఅన్నదాన నిధికి సికింద్రాబాద్ సైనికపురికి చెందిన పి.సుజాత రూ.1,01,116 విరాళంగా అందించారని ఇఒ సతీష్‌రాజు తెలిపారు. దాతలకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించారు. స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.

జల్‌జీవన్ పనుల పరిశీలన

ఆత్రేయపురం : మండలంలోని మెర్లపాలెంలో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరైన నిధులు రూ.78 లక్షల నిధులతో చేపడుతున్న పైపులైన్ పనులు, కొళాయిల ఏర్పాటు, బోర్‌వెల్ ఏర్పాటు పనులను ఎంపిడిఒ నాతి బుజ్జి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి డి.శ్రీనివాసరావు, ఎఇఆర్‌వై.శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి వై.విజయ్‌కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా నిరసన

కొత్తపేట : చంద్రబాబుకు మద్దతుగా టిడిపి నాయకులు గుబ్బల మూర్తి స్వగృహం వద్ద ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం రాత్రి కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. నిజం గెలవాలి చంద్రబాబు నాయుడు కేసులో నుండి బయటపడాలి అంటూ నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా కేసులు పెట్టి జైలుపాలు చేయడం అన్యాయమన్నారు. టిడిపి కొత్తపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు సత్యానందరావు పిలుపుమేరకు నిజం గెలవాలి పేర నిరసన తెలిపామన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గొల్లవిల్లి పంచాయతీ ఇందిరానగర్ దళితపేటలో రూ.5 లక్షల ఎంపీ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు సోమవారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ శంకుస్థాపన చేశారు. దశలవారీగా గ్రామంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగ కనకదుర్గ, వార్డు సభ్యులు పరమట సత్యనారాయణ, జనిపే మహాలక్ష్మి, చప్పిడి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు మారిశెట్టి పుండరీకాక్షుడు, వైసిపి నాయకులు జొన్నాడ చిన్ని, దేవరపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ చేరిన ఆలమూరు కళాశాల మట్టి

ప్రజాశక్తి - ఆలమూరు

మేరా మిట్టీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఆలమూరు మండలంలో సేకరించిన మట్టి సోమవారం ఢిల్లీ పార్లమెంట్ వద్ద ఏర్పాటు చేసిన కలశంలో వేశారు. ఈ మట్టి కలశాన్ని ఆలమూరు మండలం తరుపున ఎపిఒ ప్రసాద్ సోమవారం ఢిల్లీకి తీసుకెళ్లారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలు ద్వారా వెళ్లిన బృందం మంగళవారం జరిగే కార్యక్రమంలో కూడా పాల్గొంటుందని ఆయన ఫోన్ ద్వారా తెలిపారు.

స్కాలర్‌షిప్‌నకు మండపేట విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - మండపేట

స్థానిక ఎస్‌విఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన మండపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు కోరుకొండ కరిమల శ్రీను, గెడ్డం శ్రీరమ్య ఎంహెచ్‌ఆర్‌డి సిఎస్ఎస్ఎస్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎస్.వరప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుతో కలిసి వారికి ఎంపిక పత్రాలను అందజేశారు. విద్యార్థులను అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పలువురికి టిడిపి నాయకులు శ్యామ్ పరామర్శ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం సవరప్పాలెం, సమనస గ్రామానికి చెందిన సత్తి సుబ్బారాయుడు(బాబ్జి), బి.శ్రీనివాసరావు, ఎ.బద్రి విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. వారి కుటుంబసభ్యులను సోమవారం రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, టిడిపి సీనియర్ నాయకులు పరమట శ్యామ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమనస టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మామిళ్లపల్లి సుబ్బరాజు, సత్తి సాయిబాబు, సత్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా ఖాతాదారుడు కానుబోయిన వెంకటరమణ గారి కుమారుడు శ్రీనివాసు బాలాజీ పేట నుండి బొమ్మూరు బండిపై వెళుచుండగా తనకు గల రాజమండ్రి, మల్లినగర్‌లో గల ఆస్తి డోర్ నెంబర్ 79-21-11/1 గల ఆస్తి యొక్క లింకు దస్తావేజు సంఖ్యలు 191/2015, 3313/2015, 5717/2012. 4024/2010గల దస్తావేజులు పడిపోయినవి.

సదరు పైన తెలిపిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల క్రింద తెలిపిన చిరునామా నందు అప్ప చెప్పగలరు / తెలియపరచగలరు అని ప్రార్థిస్తున్నాము.

ఆస్తియొక్క షెడ్యూల్ :
తూ.గో.జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్టర్, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ రాజమండ్రి మల్లినగర్‌లో ఆర్.ఎస్.నెం. 288/1 పూర్తి స్థాయి య. మధ్య య.ఉత్తరం వైపు 6-56 సెంట్ల భూమి. 1-64 సెంట్ల స్థలం చ.గ.లు 353-66 దక్షిణం వైపున చ.గ. 270-70 భూమి డో.నెం.79-21-11/1, జి+1 డాబా హౌస్ సరిహద్దులుగా మరియు కట్టబడి ఉంది. **తూర్పు** : సుంకవల్లి శారదాదేవి ఇల్లు, 56-8, **దక్షిణం** : 30 అడుగుల రోడ్డు 43-0, **పడమర** : సుంకవల్లి పద్మావతి యొక్క భాగమైన స్థలం మరియు మాటూరి రామకోటేశ్వరరావు యొక్క భాగమైన ఇల్లు 56-8, **ఉత్తరం** : ఈ ఆస్తి మరియు డ్రీమ్ హోమ్ అపార్ట్‌మెంట్ల సైట్ మధ్య విభజన గోడ 43-0.

దాసరి సంజయ గుప్తా, న్యాయవాది
డో.నెం. 9-25-8, గుండువారి వీధి,
రాజమండ్రి, సెల్ : 931473714
కానుబోయిన శ్రీనివాస్
సెల్: 8341222809

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 28/2023

బిట్వీన్:
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రామచంద్రపురం, రి॥ బై సీనియర్ బ్రాంచి మేనేజరు రామచంద్రపురం. **...వాది**

మరియు

1) వీరమళ్ళ సురేష్, తండ్రి: భద్రరావు, 19-11-1/9, ముచ్చుమిల్లి రోడ్డు, రామచంద్రపురం.
2) వీరమళ్ళ భద్రరావు, తండ్రి: సూర్యనారాయణ, 19-11-1/9, ముచ్చుమిల్లి రోడ్, రామచంద్రపురం.
...ప్రతివాదులు

నోటీసు

పై నెంబరు దావాలోని వాది బ్యాంకు వారికి మీవల్ల రావలసిన బకాయి గురించి దాఖలు చేసి దావాలో మీకు ఎన్నిమార్లు సమనులు పంపిననూ మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నారు. మీరు **ది.07-11-2023వ తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకోవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతిని)
రామచంద్రపురం, **బుద్ధవరపు సూర్యనారాయణ**
30-10-23. వాది అడ్వకేట్

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.పి.నెం. 16/2023
ఓ.ఎస్.నెం. 218/2018

బిట్వీన్:
శ్రీ వల్లభని వెంకటరావు వగైరా **...డి. హెచ్. ఆర్స్**

అండ్

శ్రీ జొన్నలగడ్డ శ్రీనివాస్ **...జె.డి.ఆర్**
టు: జె.డి.ఆర్: జొన్నలగడ్డ శ్రీనివాస్, తండ్రి: బుల్లబ్బాయి, రామాలయం వీధి, వెదుళ్ళకుంట, గోపాలపురం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు ఇ.పి.సంగతులు తెలియజేయు నిమిత్తం జె.డి.ఆర్.కు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ సదరు జె.డి.ఆర్. బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా ఇ.పి. సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు గ్రంధములో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది.07-11-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజర ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవచ్చును.** లేని ఎడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : 07-11-2023

ఆత్కూరి సత్యనారాయణ
కొవ్వూరు, వాది తరుపు అడ్వకేట్, కొవ్వూరు.
30-10-23. సెల్: 98498 47197

అసత్య ప్రచారాలు తగదు

ప్రజాశక్తి -మామిడికుదురు

ప్రభుత్వం దళితులకు రావాల్సిన నిధులు, రాయితీ, హక్కులు అమలు చేయకుండా అభివద్ధి పదంలో నడిపిస్తున్నామని అసత్య ప్రచారాలు మానుకోవాలని, తమకు న్యాయం చేయాలని మామిడికుదురు దళిత సంఘాల నాయకులు తహశీల్దార్ రియాజ్ హుస్సేన్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. సబ్ ప్లాన్, ఎస్‌సి కార్పొరేషన్ నిధులు ఎస్‌సిల అభివృద్ధికి ఖర్చు చేయకుండా ఇతర పథకాలకు మళ్లిస్తున్నారన్నారు. వెంటనే వీటిని రాజ్యాంగబద్ధంగా ఎస్‌సి, ఎస్‌టిల అభ్యున్నతికి ఖర్చు చేయాలన్నారు. దళితులకు సంబంధించిన పథకానలు పునరుద్ధరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించన వారిలో భూపతి వెంకటపతి, నీతిపూడి చంద్రరావు, కలిగితి పల్లంరాజు, బత్తుల జనార్ధనరావు, మట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పొదుపు దినోత్సవం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పొదుపు దినోత్సవాన్ని హెచ్ఎం ముత్యాల మాణిక్యాంబ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. భవిష్యత్తు తరాల కోసం విద్యుత్, నీరు, ఇంధనం తదితర వాటిని పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్, తాతేలు పాల్గొన్నారు.

చాగల్లులో గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు సచివాలయం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, మండల ఉపాధ్యక్షులు జజ్జువరపు రామచంద్రరావు, వైసిపి నాయకులు జట్ట ఏడుకొండలు, గంధ్రోతు సురేంద్ర కుమార్, ఇతర నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: పిఠాపురం
ఐ.పి.నెం. 7/2022

బిట్వీన్:
పెనుగొండ రామయ్యప్ప **...పిటీషనరు**

మరియు

దాసరి బాబ్జి, తండ్రి: అప్పలరాజు, దాసరి సూపర్ మార్కెట్, బెల్లపు వీధి, తుని, తుని మండలం, కాకినాడ జిల్లా.
...1వ రెస్పాండెంటు

పై నెంబరు గ్రంధములో పిటీషనరు, పిటీషను పరిహారం నిమిత్తం మీపైన పిటీషను దాఖలు చేసినందున పై కోర్టు వారి ఎదుట **ది.02-11-2023న ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలెను.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

వేదుల సుబ్రహ్మణ్యం
అడ్వకేట్, పెద్దాపురం.
సెల్: 90526 99989